# శ్రీ దేవీ స్మరణతో పూజలతో మారు మ్రోగుతున్న భారత దేశము లోని అన్ని ఆలయాలు, శక్తి పీఠాలు

శ్రీ లలితా భవానీ దేవి పరబ్రహ్మమయి. పరబ్రహ్మమునకు 3 స్థితులున్నవి. 1. సృష్టి – ఇది కంటికి కనిపించేది.

2. ఈ పర్వతాలు, ఈ పువ్వులు, ఈ ఋతువులు, వర్షం రావటం, క్రమంగ తప్పక వచ్చే సూర్యుడు, ఆకాశంలో తిరిగే అనేక నక్షత్ర మండలాలు, పాల పుంతలు, ఇవన్నీ ఎవ్నో చేస్తున్నా, ఆ శక్తి ఎవరో, ఎవరి కంటికీ కనపడదు. ఈ శక్తిని అవ్యక్తము అంటారు. అయితే ఈ శక్తి ఋషులు, మునులు, యోగులు, తపోధనులు వీరికి గోచరిస్తుంది.

3. పై రెంటికీ మధ్య స్థితి, వ్యక్తా వ్యక్త స్థితి.

ఈ పై స్థితులు మూడింటినీ, తపస్సు వల్ల కలిగే జ్ఞానంతో మాత్రం దర్శించుటకు వీలు కలుగుతుంది. అలాంటి జ్ఞానమిచ్చేది 'శ్రీ భవానీ'. శ్రీ లలితా భవానీ, మహా త్రిపుర సుందరీ దేవి.

ఇది కలియుగం కనుక, మానవ జాతి, తీవ్రమైన 'భవం' అనే అనారోగ్యం పాలిట బడినది. ఇది చాలా తీవ్రమైన వ్యాధి. ఇంతటి వ్యాధి నుండి రక్షించే మహా ఔషధం ఏమిటి? "శ్రీ జగన్మాత - నవరాత్రీ వ్రతం".

మంత్ర శాస్త్రములో ఒక దివ్య ప్రార్ధన శ్లోకం ఉన్నది.

ఓం శ్రీ మాతా మమ భవానీ దేవీ

శ్రీ శంకరార్ధంగ శరీరిణే శివే లలితే, సౌభాగ్యం

కురు మే దేవీ, శివ శక్త్యై నమో స్తుతే

ధన ధాన్య పశు క్షేత్రం భర్తు సంరక్షణం తధా

సుపుత్రం చ మహాదేవి దేహిమే లలితే కరుణాలయే||

శ్రీ లలితా భవానీ నామం పరమ మంగళ కరమైనది. శ్రీ శరన్నవరాత్రులలో శ్రీ మాతను పూజించిన వారికి కల్ప వృక్షమై, దేవీ సర్వ సౌభాగ్యాలూ ప్రసాదిస్తుంది. శ్రీ మాతకు అనేక శక్తి పీఠములున్నవి. ఆ పీఠములందు దివ్య గురువులు ఎంతో తపో సాధనలు చేసి, తమ శక్తిని ఈ పీఠములన్నిటినీ, మరింత శక్తి మంతము గావించారు. శ్రీ శార్వరీ నామ సంవత్సరము, ఆశ్వయుజ మాసము, అక్టోబరు నెలలో శ్రీ దేవీ శరన్నవరాత్రులు నిజ ఆశ్వయుజ శుక్ల పాడ్యమి అక్టోబరు 17 వ తేది నుండి 26 వ తేది వరకు, శ్రీ మణి ద్వీపమహా సంస్థానంలో శ్రీ లలితాంబికా దేవి త్రిశక్తి శ్రీ చక్ర మేరు పీఠములో మహా వైభవోపేతముగా నవరాత్రి మహోత్సవములు జరగబోవుచున్నవి. ఎవరు నవరాత్రులలో, చేతికి కంకణము ను మంత్ర యుక్తముగ దీక్ష వహించి ధరించి, 10 రోజులు ఉపవాసంతో, కేవలము పాలు పండ్లు మాత్రం స్వీకరించి,ఉపవశించి శ్రీ జగన్మాతను, రాత్రి సమయంలో, శ్రీ చక్రమును, శ్రీ లలితా రహస్య నామ సహస్రములతో పూజింతురో, వారు సాక్షాత్ శ్రీ

లలితా రూపులగుదురు. అట్టి ఉత్తమ భక్తుల హృదయమును తనకు పీఠముగా చేసుకొని, స్వయంగా శ్రీ లలితా దేవి, వారి యందు ప్రకాశించుచు, తద్రూప యగుచున్నది. ఎవరు దేవిని ఉపాసిస్తారో, వారికీ, దేవికీ భేదం లేదని, శ్రీ లలితా సహస్ర నామం ఫల శ్రుతిలో చెప్పబడినది.

శ్లో|| "మహా నవమ్యాం యో భక్తః
శ్రీ లలితా దేవీం శ్రీ చక్ర మధ్యగాం,
అర్చయే నామ సహస్రై స్త స్యముక్తి కరే స్థితా "

శ్రీ మాత లలితా దేవిని, శ్రీ చక్రము నందు, ఎవరు శ్రీ లలితా సహస్ర నామాలతో దేవి కుంకుమతో, వివిధ పుష్పాలతో పూజింతురో, వారికి మోక్షము, అరచేతిలో పండు వలె లభించును. నవరాత్రులు శ్రీ లలితా దేవి పూజకు అత్యంత విశేష దినాలు. అందులోనూ "ఇది సాధారణ నవమి కాదు; మహా నవమి. ఈ మహా నవమి శ్రీ దేవీ పూజకు అత్యంత విశేషమైనది.



శ్రీ దేవీ పూజలను గురించి, శాస్త్ర గ్రంథాలు ఏమి చెప్పుచున్నవనగా,

**శ్లో|| యస్తు నామ సహస్రేణ శుక్రవారే సమర్చయేత్”**

ఎవరు సహస్ర నామాలతో ప్రతి శుక్రవారం, శ్రీ మహా దేవి లలితాంబికను పూజింతురో, వారి పుణ్యములు వర్ణనాతీతము. వారికి సకల సౌభాగ్యములు అన్ని కోరికలు తప్పక సిద్ధించును. అంతేగాక, వారికి తప్పక దేవీ సాయుజ్యము నిస్సందేహముగ పొందగలరు. ప్రతి పౌర్ణమి దినము నాడు, ఉపవశించి, శ్రీ లలితా దేవిని శ్రీ చక్రములో- సహస్ర నామాలతో అర్చించిన వారికి, ప్రత్యేక రాత్రి సమయంలో, ఎవరు శ్రీ చక్రమును పూజింతురో వారు శ్రీ లలితా దేవి స్వరూపులగుదురు. ఇక నవరాత్రులలో శ్రీ లలితా దేవిని ఆరాధించిన వారిలో దేవీ తన సమస్త కళలన్నింటినీ, ప్రసరింప చేసి, గొప్ప బ్రహ్మ తేజస్సును అనుగ్రహించి, వారి హృదయమే తనకు శక్తి పీఠముగ ఒనరించుకొనును. ఉత్తమ భక్తులకు దేవీ కి ఎట్టి భేదము లేదు. శివ మంత్రాలు ఈ దేవిని ఇచ్ఛా శక్తి “ఉమా” అని కీర్తించాయి. తపస్సు ధనముగ గల, గొప్ప యోగీశ్వరులకు, ఏ ఇచ్ఛ ఉంటుందో, ఆ మోక్ష ఇచ్ఛయే; ఆ ఇచ్ఛా శక్తి యే ఈ ఉమా భవానీ దేవి. అసలు ఉమా అంటే అర్థం ఏమిటి అనగా, మనస్సుతో ఊహించుటకు, నోటి తో వర్ణించుటకు ఎన్నటికీ తరం కానంత అపారమైన కాంతి ప్రవాహము నకే ‘ఉమా’ అని అర్థము.

ఉమా భవానీ, లలితా భవానీ, దుర్గా భవనీ అనే తల్లి నామం పలికితే చాలు, జన్మ జన్మల, కొండల కన్నా ఎత్తైన పాతకాలను నశింప చేయునది.

నవరాత్రులలో 6 సం|| వయస్సు గల బాలికను, 'ఉమా' అనే నామంతో నవరాత్రులలో పూజిస్తారు. జగన్మాత త్రిజగద్వంద్యా, 3 లోకముల చేత నమస్కరింపబడునది శ్రీ లలితాంబికా దేవి. భూలోకము, భువర్లోకము, సువర్లోకాలలో ఉండే వారందరి చేత నమస్కరింపబడునది; సేవింపబడునది. అంతేకాక, యక్ష, కిన్నెర,కింపురుష, సిద్ధ, సాధ్య, గంధర్వాదుల చేత, పూజించబడునది. అన్ని లోకములలోని ఋషులు, దేవతలు, సర్వులూ, శ్రీ లలితా జగన్మాతను సేవింతురు. బ్రాహ్మీ, మహేశ్వర, వైష్ణవీ, మూర్తి త్రయం, అమ్మ రూపాలే. సర్వ దేవతలకు అధీశ్వరి. లోకత్రయం చేత పూజింపబడునది 2020 సంవత్సరము, నిజ ఆశ్వయుజ శుక్ల పాడ్యమి 17 వ తేది శనివారం, మొదటి దినము నవరాత్రి ఆరంభ దినము. కలశ స్థాపనము తో గణపతి పూజ, పుణ్యాహ వాచనము తో ప్రారంభమగును. శ్రీ గురు పీఠం, శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారికి, గురు పూజ జరుగును. తర్వాత సప్త ఋషుల, పూజశ్రీ ఆది శంకరాచార్యుల వారి పూజ జరుగును. సమస్త సద్ గురువులందరికి గురు వందన పూజ జరుగును. ఈ విశేష గురు పరంపరా పూజా కార్యక్రమము చాలా వైభవోపేతముగా జరుగును. ఈ దినమే తులా

సంక్రమణము భారతీయ కాలమాన ప్రకారము రాత్రి 8 గం-36 నిముషములకు ప్రారభమగును. ఈ సంవత్సరము అత్యంత ప్రత్యేక పూజలు 10 రోజులకు, దశ విధ అవతారము లలో దేవిని పూజించుట గొప్ప సౌభాగ్యము. ఇది కోటి జన్మల భాగ్యము వల్ల కానీ లభించదు. దీనికి జగదంబ దాల్చిన ఒక్కొక్కరూపము, ఒక్కొక్క అవతారమునకు విశేష పూజ, విశేష అలంకారము, మహా పూజ విశేష హోమము, ఉత్సవము జరుగును.

ఆశ్వయుజములో పూజ-హోమము – సాయంకాలం ఊరేగింపు.

| | | |
|---|---|---|
| 1.శుద్ధ పాడ్యమి | శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పవిత్ర మహా పూజ – శ్రీ చండీ హోమం | కమల వాహనము |
| 2.శుద్ధ విదియ | శ్రీ కంచి కామాక్షిదేవి మహా పూజ – శ్రీ చండీ హోమం | చంద్ర ప్రభ వాహనము |
| 3.శుద్ధ తదియ | శ్రీ రాజ రాజేశ్వరీ దేవి మహా పూజ – శ్రీ చండీ హోమము | సూర్య ప్రభ వాహనం |
| 4. శుద్ధ చవితి | శ్రీ అన్నపూర్ణేశ్వరీ దేవి పూజ – శ్రీ చండీ హోమము | ముత్యాల పందిరి |
| 5.శుద్ధ పంచమి | శ్రీ విజయ చాముండేశ్వరీ మహా పూజ – శ్రీ చండీ హోమము | పెద్ద శేష వాహనము |
| 6.శుద్ధ షష్టి | శ్రీ శాకంబరీ మహాదేవి మహా పూజ – శ్రీ చండీ హోమము | గజ వాహనము |
| 7.మహా సప్తమి | శ్రీ వేద సరస్వతీ దేవి మహా పూజ – శ్రీ సరస్వతీ హోమము-శ్రీ చండీ హోమము | హంస వాహనము |
| 8.మహా అష్టమి | శ్రీ అష్ట దశ భుజ దుర్గా దేవి పూజ – శ్రీ దుర్గా పూజ – శ్రీ చండీ హోమము | వ్యాఘ్ర వాహనము |
| 9.మహా నవమి | శ్రీ మహిషాసుర మర్దినీ దేవి పూజ- శ్రీ దుర్గా పూజ - శ్రీ చండీ హోమము | సింహ వాహనము |
| 10.మహా విజయ దశమి | శ్రీ లలితా భవానీ శివ శక్తి మహా పూజ-శ్రీ చండీ హోమము | కామధేను వాహనము |
| శ్రీ చండీ హోమమునకు ప్రతి రోజు 1000 కమలాలు సమర్పింపబడును & 900 pounds స్వీట్ పొంగల్ శ్రీ చండీ హోమం లో సమర్పింపబడును. | | |



## 10 రోజులు దసరా పండుగలో –10 అలంకారాలతో విరాజిల్లు శ్రీ జగన్మాత:

జగదంబను దశరా నవరాత్రులలో దశ విధ రూపాలలో శ్రీ మాతను అలంకరిస్తారు.

ఒకటవ దినము- శ్రీ బాలా త్రిపుర సుందరిగా మహా పూజ తో కార్యక్రమము ప్రారంభమగును. శ్రీ మాత చిన్నారి బాలికగ ఆరాధింపబడుతుంది. బాలా మంత్రాలతో విశేష పూజలు, శ్రీ చక్రానికి, పంచామృత అభిషేకాలు,ప్రత్యేక కుంకుమార్చనలు మొదటి రోజు జరుగును. ఆ దినం ఉదయం చండీ పారాయణం జరుగును. అమ్మ వారి శక్తి పీఠం లో ఉన్న, అష్టాదశ భుజముల శ్రీ చాముండేశ్వరీ దేవి అమ్మ వారికి, గొప్ప పూజ చేసి మొదటి రోజు ఉదయం అక్టోబరు 17. శ్రీ జగన్మాత అనుజ్ఞ కోసం దేవీ ప్రార్ధన, తర్వాత భూమాత అనుమతికి పూజ, గంగా దేవి పూజ, మృత్తిక సంగ్రహణ పూజ, జరుగును. తర్వాత, శ్రీ గురు దక్షిణా మూర్తి “గురు వందనం” తో పూజ జరుగును. పిదప

“ప్రధమ వందనం శ్రీ గణనాధా” కార్యక్రమంలో శ్రీ విశేష గణేశ పూజ జరుగును. పిదప పుణ్యాహవాచనము, ఋత్విక్ వరణము, అంకురార్పణ,కౌతుక బంధనము, పిదప అరణి తో “అగ్ని మధనం చేసే ప్రత్యేక కార్యక్రమములో అగ్ని జననము- షోడశ సంస్కారములు, నామకరణము, జరిగి, అగ్ని పూజ పూర్తి అయిన పిదప, అన్ని నదుల పవిత్ర జలములతో కలశ స్థాపనము జరుగును.

ఈ సంవత్సరము నవ గ్రహములు సరియైన శక్తి నివ్వటం లేదని చెప్తున్నారు. గ్రహముల బలముల కన్నా, దేవీ బలము చాలా చాలా శక్తివంతమైనది. అక్టోబరు 18 వ తేది నుండి, 26 వ తేది వరకు, ప్రతి ఉదయము గర్భాలయములో- 5.00గం-6-30 వరకు, **గర్భాలయం లో శ్రీ లలితా దేవికి, మహాభిషేకం** జరుగును. ఈ సుప్రభాత సుందర అభిషేక దర్శనం,దర్శించిన వారిదే జన్మ. ఆ జన్మే సార్ధకము అయిన జన్మ. శ్రీ లలితాంబికా దేవి నిజరూప దర్శనం వలన, సకల పాపాలు నశించును. ఉదయం 6-30 నుండి 9.00 వరకు శ్రీ మహా రుద్రాభిషేకం వేద పండితుల చేత, వేద పారాయణము జరుగును.

## ఉత్సవ మూర్తులు శ్రీ లలితాంబికా దేవీ, శ్రీ మహా లక్ష్మీ, శ్రీ మహా సరస్వతి దేవి మూర్తులు అభిషేకాలు.

పవిత్ర అనేక నదీ జలాలతో, పంచ సూక్తాభిషేకాలు, శివ లింగమునకు రుద్రాభిషేకములు, విశేషముగ అలంకార దర్శనము, కమలార్చనలు, సుగంధ కుంకుమార్చనలు, దివ్యమైన అనేక మంగళ హారతులు, నైవేద్య సమర్పణలు, పిదప, తీర్థ ప్రసాద వినియోగము జరుగును.

## అమ్మ అనుగ్రహానికి సోపానము – శ్రీ మణి ద్వీపము




మూడు కోట్ల దేవతలకు నిత్య నివాసం – శ్రీ మణి ద్వీపము. ఈ తపో భూమిలో, మనం చేసే చిన్న పూజ, జపం, దానం, ధర్మం, తపస్సు, అనంత ఫలితములు ప్రసాదించును.

ఇక్కడ శక్తి పీఠములో ఒక్క సారి ఒక మంత్రం జపిస్తే, అది లక్ష సార్లు జప పుణ్య ఫలితమును ప్రసాదించును. ఇక్కడ అభిషేకాలు, అన్ని గర్భాలయములలోనూ ఉదయం జరుగును. మరియు ఉత్సవ మూర్తులకు అభిషేకములు, విశేష ఆరాధనలు, అర్చనలు జరుగును. కేవలం మనం అనుకున్నంత మాత్రానో లేక ధనమున్నంత మాత్రాన్నో,

మానవులు దేవిని ఆరాధించలేరు. నవరాత్రులలో అమ్మవారిని ఆరాధించాలంటే ఒక గొప్ప “యోగం” పట్టాలి. ఆ ‘యోగం’ పట్టితే తప్ప అందరికీ జగన్మాతను సేవించే భాగ్యం భక్తులకు కలుగుతుంది. ఇందుకు, శ్రీ జగత్ గురువులు, శ్రీ ఆది శంకర భగవత్ పాదుల వారు ఇలాగ అంటున్నారు.

**“ప్రణంతుం, స్తోతుంవా, అకృత పుణ్యః ప్రభవతి“**

ఈ జన్మలో, అమ్మ నీకు చేతులెత్తి నమస్కరించాలన్నా, కొన్ని కోట్ల కోట్ల జన్మల మహా పుణ్యం కావాలని అంటున్నారు. కేవలం ‘పుణ్యం’ మాత్రమే కావాలని అంటున్నారు శంకరుల వారు.



**శ్రీ మాతకి శ్రీ లలితా భవానీ దేవికి అభిషేకం:-**

శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహా సరస్వతీ సహిత, శ్రీ లలితాంబికా దుర్గా భవానీ దేవికి అభిషేకము.

1. శ్రీ సూక్తం
2. శ్రీ మేధా సూక్తం
3. శ్రీ దుర్గా సూక్తం
4. శ్రీ దేవీ సూక్తం
5. శ్రీ రుద్రం తో

ఈ 5 సూక్తాలు పఠిస్తూ, అనేక ద్రవ్యాలతో అభిషేకము చేయబడుతుంది. పసుపు కలిపి గంగా జలాలు, కుంకుమ కలిపిన గంగా జలాలు, చందనం కలిపిన గంగా జలాలు, స్వచ్ఛమైన పన్నీరు, గోవు పాలు, గోవు నేయి, తేనే,ఫల రసాలు, ఇలాగ ఎన్నింటినో, అభిషేకాలు మంత్ర యుక్తముగా జరుగుతాయి. స్వచ్ఛమైన ఉచ్చారణలో ఏ దోషాలు లేకుండా చేసే వేద మంత్రాలు, వల్ల జరిగే అభిషేకం ఏం ఫలితం ఇస్తుంది? 84 లక్షల జన్మలలో తాను స్వయంగా జీవితంలో చేసిన, దుష్కర్మలన్నియు, సత్కర్మలన్నియు, ఆ జీవి యొక్క అన్నమయ, ప్రాణమయ, మనోమయ కోశాలలో మరియు విజ్ఞాన మయ కోశం లోనూ, అతి సూక్ష్మాతి సూక్ష్మ రూపంలో ఉన్నవి. హృదయాన్ని అభిషేకం పరమ పవిత్రం చేస్తుంది. ఈ

సూక్ష్మాతి సూక్ష్మ కోశాలను, శుద్ధి చేసే శక్తి ఈ అద్భుత సూక్తముల కున్నది. అయితే, ఇది తప్పక జ్ఞాపకం ఉంచుకోవాలి. బీజాక్షరము, Passwords వంటివి. అవి ఏమాత్రం తప్పు చదవరాదు. అలా చదివితే, అలా చదివిన వారి వలన నేచర్ లో అనేక అగ్ని, జల ప్రమాదాలు కలుగును.

**అభిషేక ద్రవ్యాలు – వాని ఫలాలు.**

1. గోక్షీరము – సుఖ సంతోషాలు
2. గో దధి(పెరుగు) – ధాన్య వృద్ధి
3. తేనే-భోగభాగ్యాలు
4. నేయి- వ్యాధి విముక్తి
5. పటిక బెల్లం పొడి – ఆరోగ్య ప్రాప్తి
6. పంచ గవ్యాలు – రాజ భోగాలు
7. పసుపు – 1. వివాహ యోగము 2. పవిత్ర గృహ జీవనం
8. చెరకు రసం – గొప్ప అభివృద్ధి
9. విభూధి – కార్య సిద్ధి
10. నవ ధాన్యాలు – నవగ్రహ దోష నివారణ
11. ఉత్తరేణి – సుఖ సంతోషాలు
12. ఫల రసాలు – గొప్ప ఉన్నతికి వెళ్తారు
13. గంగా జలం – కార్య సిద్ధి, అభివృద్ధి

14. బిల్వ దళాలు – అష్ట దారిద్ర్య నాశనం
15. గన్నేరు పూలు జలం – లక్ష్మీ కటాక్షం
16. మందారం జలం – అన్యోన్యత
17. రుద్రాక్ష – శివ కటాక్షం
18. మల్లెలు(జలాలతో చేసి) – వంశ వృద్ధి

## జై దుర్గే లలితా భవానీ తవ చరణం శరణం:-

ప్రమాణములకు, అందనిది, ఆద్యంతములు లేనిది, శ్రీ లలితాంబికా అఖండ ప్రకాశం. ఆశ్వయుజ మాసంలో శ్రీ పెనుశిల క్షేత్రం, శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలు, గొప్ప వైభవోపేతముగా, 10 రోజులు, 10 రకముల అలంకారము లతో, ప్రతి నిత్యం చండీ పారాయణములతో ప్రతి రోజు 12 చండీ పారాయణములు, 10 రోజులకు మొత్తం, 120 చండీ పారాయణములు జరుగును. తర్వాత ప్రతి రోజు మహిమోపేతంగా శ్రీ చండీ యజ్ఞములు 10 రోజులు జరుగును. భక్తులారా,నవరాత్రులలో అమ్మలగన్న అమ్మను, శరణాగతి పొందుదాము; భక్తి తో జగన్మాతను సేవిద్దాము. ప్రతి రోజు మీ ఇంట్లో కూర్చునే, మణి ద్వీప కార్యక్రమములు వీక్షించండి. మీ ఇల్లే శ్రీ మణి ద్వీపం, మీ ఇల్లే కైలాసము. జగన్మాత పూజలు, పారాయణాలు,దుష్ట శక్తులను, దూరం చేయును. పరదేవత ప్రత్యక్ష కార్యక్రమాలు దర్శించండి.

అన్ని చింతనలు, అన్ని కష్టములను,దూరం చేసే, శ్రీ లలితా సహస్ర నామములతో ప్రతి రోజు 1000 ఎర్రని కమలాలతో శ్రీ లలితా దేవికి, ప్రత్యేకముల కమలములతో హోమము జరుగును. స్వచ్ఛమైన ఆవు నేయి లో ముంచిన కమలాలు, ప్రత్యేకమైన సమిధలు, దేవదారు, జమ్మి, మేడి, న్యగ్రోధ సమిదల తో 1000 తామర పువ్వులతో ప్రతి నిత్యము ప్రత్యేకముగా, సర్వ మృత్యు నివారిణి అయిన అమ్మను, సర్వ వ్యాధి ప్రశమని అయిన జగదంబకు హోమాలు జరుగును.

## అభీష్టాలు అనుగ్రహించే అమ్మ జగదంబకు అద్భుత హోమాలు:-

ప్రతి నిత్యం- శ్రీ గణేశ సహస్ర మోదుక హోమము మరియు శ్రీ మహా రుద్ర హోమములు జరుగును. ఇవి గాక, శ్రీ కాత్యాయనీ దేవి మూల మంత్ర హోమము, శ్రీ నవ దుర్గా హోమము, ఆయుష్య హోమము, శ్రీ లక్ష్మీ నృసింహ హోమములు, నక్షత్ర శాంతి హోమము, నవగ్రహ శాంతి హోమములు, శ్రీ సుబ్రమణ్యేశ్వర మూల మంత్ర హోమములు, శ్రీ రామ తారక మంత్ర హోమము, శ్రీ ఆంజనేయ స్వామి మూలమంత్ర హోమములు, శ్రీ మహా లక్ష్మీ దేవికి శుక్రవారం ప్రత్యేక హోమములు, శ్రీ మహా సరస్వతీ దేవి హోమము, శ్రీ మహా గణేశ లక్ష మోదుక హోమము, శ్రీ దుర్గాష్టమికి, 23 వ తేది శుక్రవారం

దుర్గాష్టమి రావటం ఎంతో విశేషం. ఈ దినం, శ్రీ దుర్గా మూల మంత్ర హోమము, శ్రీ దుర్గా సూక్త హోమము, శ్రీ చండీ హోమము ప్రతి నిత్యమూ వలె ఉండును. 24 మహర్నవమి

ఉ. – 8-18 ని|| ప్రారంభమగుచున్నది. శ్రీ మహా చండికా దేవి ప్రత్యేక హోమము 25 వ తేది మహా దశమి నాడు, 108 రకముల విశేష హోమ ద్రవ్యాలతో, కనీ వినీ ఎరుగని రీతిలో శ్రీ లలితా భవానీ దేవికి, మహా పూర్ణాహుతి జరుగును. ఇవి గాక, ఇంకా అనేక ప్రత్యేక హోమములు ప్రతి రోజూ ఉండును.

1. శ్రీ ధన్వంతరీ ఆరోగ్య రక్షా హోమం
2. శ్రీ సుదర్శన మూల మంత్రము తో సమస్త క్షుద్ర ప్రయోగ రక్షణ హోమం
3. శ్రీ నాగేశ్వర 'నవనాగా మూలమంత్ర హోమం
4. ఆశ్లేషా నక్షత్రం వారి కోసం ప్రత్యేక హోమం పూజ
5. శ్రీ శ్రీ సూక్త హోమము
6. శ్రీ పురుష సూక్త హోమములు
7. గృహ శాంతికై 'గృహ శాంతి' వాస్తు శాంతి హోమము, దీనిలో పెట్టిన యంత్రము ప్రసాదముగ పొంది భక్తులు దీనిని ఇంటిలో స్థాపించుటకు హోమము.

8. శ్రీ లలితా పంచమికి – శ్రీ గురు అరుణాచల దక్షిణా మూర్తి హోమములు
9. శ్రీ స్వయం వర కళ్యాణ పార్వతీ హోమము
10. శ్రీ అరుణ హోమము
11. శ్రీ గాయత్రీ మహా యజ్ఞ్యం ఇలాగ చాలా చాలా హోమాలు, అనేకమంది రుత్విజులతో అనేక హోమాలు నిర్వహించ బడును. ఇంత శక్తి వంతమైన ప్రత్యేకమైన హోమములు జరగటం అందులో పాల్గొనుటకు, మనం ఎంతో అదృష్టవంతులము. ఇంత మంచి అవకాశము మన జీవితంలో రావటం చాలా విశేషం.

## శ్రీ పంచ బ్రహ్మాసనము పైన ఆసీనురాలైన శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ శివ శక్తి లలితా త్రిపుర సుందరీ దేవి.

సమస్త భారతదేశములో, సర్వ దేవీ శక్తి పీఠములలో ఎక్కడా లేని విధముగా, శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి పంచ బ్రహ్మాసనము పైన ఆసీనురాలైన ఏకైక శ్రీ మాత త్రిశక్తి పీఠం పెనుశిల లోని శ్రీ మణిద్వీపము. స్మరణ మాత్రము చేతనే, సకల కోర్కెలు నెరవేర్చు జగజ్జనని. కోట్లాది బ్రహ్మాండములు ధరించిన శ్రీ ఆది పరాశక్తి, శ్రీ చక్ర స్థిర ప్రతిష్టమైన పరమ శక్తి వంతమైన పీఠంలో సౌభాగ్యదాయిని గా విరాజిల్లుతూ, భక్తుల

సర్వ అభీష్టములు నెరవేర్చు చున్నది. పిలిచినంతనే పలికే తల్లిగా ఇక్కడ వెలుగొందుతూ, నవరాత్రులలో 10 రూపములు ధరించి, విశేష పూజలు అందుకుంటున్నది. మొదటి దినము శ్రీ బాలా త్రిపుర సుందరిగా అరుదెంచుతున్న శ్రీ మాతకు, ఆవాహనము,షోడశ పూజలు,చతుష్షష్టి ఉపచారములు జరుగును. పిదప, భక్తుల నామ నక్షత్రముల మీద మహా సంకల్పము చేసి, వారికి శుభాశీర్వాదములు అందించి, దేవి కి మహా పూజ జరుగును. పిదప, శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవికి, విశ్వ కమలంతో అసీనురాలిగ చేసి, పుష్పాల మాలికలతో గొప్ప అలంకారముల చేసి, ధూప దీప, నైవేద్యాలు సమర్పించగా మేళ తాళాలతో గొప్ప ఉత్సాహము తో మహోత్సవము జరుగును. ఇది మొదటి నాడు జరుగునది.

## 2020 – నవరాత్రి నిత్య హోమాలు

1. అక్టోబరు 17 వ తేది శని వారం.

    I. 1. శ్రీ గురు వందనం.

    2. శ్రీ దక్షిణా మూర్తి స్వామి వారి పూజ, సప్తర్షి పూజ

    3. సనత్ సనందనల పూజ

    4. శ్రీ ఆది శంకరాచార్యుల వారి పూజ

2. శ్రీ మహా గణేశ పూజ

3. శ్రీ పుణ్యాహవాచనము

4. అంకురార్పణ

5. అగ్ని మధనం

6. కలశ పూజలు

7. సర్వాలంకార కలశ స్థాపనము

II. గర్భాలయాలు – అన్నీ అభిషేకాలు.

హాలులో అభిషేక మూర్తులకు – అన్నీ అభిషేకాలు

III. ఈ దినం హోమాలు: విశ్వ శాంతి కి ప్రత్యేక హోమము.

1. 1008 మోదుకలతో కార్య సిద్ధి శ్రీ లక్ష్మీ గణపతి హోమము
2. 1008 కమలాలతో శ్రీ లలితా సహస్ర నామ హోమము
3. శ్రీ చండీ ఉపాసకుల చేత – "శ్రీ చండీ హోమము"
4. శ్రీ రుద్ర హోమము
5. ప్రతి రోజు శ్రీ చండీ పారాయణాలు – 12 జరుగును.*10 రోజులకు 120 పారాయణాలు జరిగి చాలా చాలా విశేష ఫలితం ప్రసాదించును. ఈ దినం చిత్త, స్వాతి నక్షత్రం వారు హోమం చేసుకున్న మంచిది.

**6. ఈ దినం ప్రత్యేక హోమం: శ్రీ నవగ్రహ శాంతి హోమం.**

Note-I: నవగ్రహములు ముందు positive శక్తి నివ్వాలి. అందుకే ఈ హోమం మొదటి దినం చేయుట వలన, నవరాత్రులలో చేయు అన్ని కార్యక్రమము, అన్ని హోమములు అద్భుతమైన ఫలితం ప్రసాదించును. ఈ నవగ్రహ హోమం నవరాత్రి నాడు చేయుట వలన, డిసెంబరు, జనవరిలో రాబోవు అనేక ఉపద్రవముల నుండి గొప్ప రక్షణ లభించును.

II Note: మీకు అవకాశం ఉంటె శ్రీ చక్రం ముందు ఈ దినం సాయంకాలం 6 గం|| - 7 గం|| మధ్య, 5 రంగుల వత్తులతో, ఒక్కొక్క (ప్రమిదలో – 2 దీపాలు, 5 ప్రమిదలలో 2 చొప్పున, (10 రోజుల నవరాత్రికి) మొత్తం 10 దీపాలు, ఆవు నేయి వేసి వెలిగించండి. దీని వలన అష్ట దారిద్ర్యం పటాపంచలవుతుంది.

III. నవగ్రహ హోమంలో మీకు లభించే, ప్రత్యేకమైన శక్తి పొందిన అమూల్యమైన నవరత్నాలు, 5 పంచ లోహాల ముక్కలు ఒక చిన్న క్లే పాట్లో ఉంచి, పూజలో ఉంచండి.మీ ఇంట్లో అందరికి మంచి జరగాలని ప్రార్థించండి.

ఈ క్రింది మంత్రం 54 సార్లు జపించండి. 16 సార్లు వ్రాయండి.

**ఓం గం గ్రహ నక్షత్రాధిపతయే గణపతయే నమః**

ఇలా జపించినందున, మీకు ఏ దోషం ఉన్నా, చాలా వరకు బరువు తగ్గుతుంది. శాంతి కల్గుతుంది.



## 2 వ రోజు – అక్టోబరు 18 ఆదివారం- విదియ

I. గురు పూజ, గురు మండల పూజ

1. శ్రీ గణేశ పూజ – 1008 మోదుకలతో శ్రీ మహా రాజ గణపతి హోమము
2. 1008 తామర పువ్వులతో శ్రీ లలితా మహా రాజ్ఞి కి సహస్ర నామాల కమల హోమము. (సర్వ అదృష్టాలను ప్రసాదించునది ఈ మహా శక్తివంతమైన హోమము)
3. నియమ నిష్ఠ కల సదాచార సంపన్నుల చేత చేయబడు శ్రీ చండీ హోమము.
4. 2 వ రోజు: 24 పారాయణాలు, దేవికి క్షీర తర్పణాలు జరుగు ప్రత్యేకమైన పూజ
5. శ్రీ రుద్ర హోమము
6. ఈ దినము స్వాతి నక్షత్రం. పగలు- 12-11 వరకున్నది.పిదప విశాఖ నక్షత్రం ఉన్నది. ఈ రెండు

నక్షత్రాల వారు తమ నక్షత్రం పేరు మీద హోమం చేసుకున్న ఎన్నో రాబోవు చికాకులు కష్టాలకు అడ్డుకట్ట వేసినట్లు అగును.

7. ఈ దినం ప్రత్యేక హోమము "ఆయుష్ హోమము" & విశ్వ శాంతికి ప్రత్యేకహోమము-ప్రార్ధనలుండును.

Foot Note: ఈ ఆయుష్ హోమమునకు, కాల సర్ప దోష యంత్రమును మీకు శక్తివంతము చేసి యజ్ఞ్యం లో పూజించి పంపగలరు. ఈ యంత్రం మీరు పొందిన తర్వాత ఒక 10 రోజులలోపున ఈ యంత్రాన్ని చేతిలో ఉంచుకొని, 9 సార్లు శ్రీ మృత్యుంజయ హీలింగ్ మంత్రం జపించి, పిదప, ప్రవహించే నీటిలో వదలి వేయండి. మీ నెగటివ్ శక్తి ని, ఈ యంత్రం ద్వారా నది విత్ డ్రా చేస్తుంది.

Note: మొదటి రోజు వెలిగించి నట్లే, దీపాలు North face చేస్తూ పెట్టండి. 2 వ రోజు సైతం ఆవు నేయితో మాత్రం 10 దీపాలు వెలిగించండి. దీంతో మీ ఇంట్లో వెలుగు, సుఖ సంతోషాలు నిండుతాయి.

"ఓం మహా దుఃఖ నాశిన్యై దుర్గే రక్ష రక్ష స్వాహా"

16 సార్లు వ్రాయండి. 54 జపించండి. దారిద్ర్య బాధ తొలగుతుంది.



## 3 వ రోజు – అక్టోబరు 19 తదియ- సోమ వారము

1. నవరాత్రులలో మొత్తం 516 రుద్రాభిషేకాలు జరుగును. ఈ దినం సోమవారం, చాలా ప్రత్యేక పూజలు శివ శక్తులకు సమానంగా జరుగును. ఈ దినం – ఉ 10.54 వరకు విశాఖ నక్షత్రం.

   ఉ – 10.55 గం|| అనురాధ నక్షత్రం వచ్చును.

   ఈ పై 2 నక్షత్రాల వారికి, హోమాలు, వారి పేరు మీద జరిగిన ఎన్నో శుభాలనిచ్చును. "విశ్వ శాంతికి హోమము"
2. 1008 మోదుకలతో, శ్రీ వల్లభ గణపతి హోమము
3. 1008 కమలాలతో శ్రీ లలితా భవానీ దేవి హోమము
4. శ్రీ రుద్ర హోమము
5. విద్యుక్తమైన శాస్త్ర రీతిలో "శ్రీ చండీ హోమము"



**ఈ దినం ప్రత్యేకహోమము –**

**గురు బలం కోసం-**

**శ్రీ దక్షిణా మూర్తి హోమము**

Foot Notes: ఈ పూజ ద్వారా పొందిన ప్రసాదం ఏం చేయాలి? ఎక్కడ ఉంచాలని అడుగుతుంటారు. అందుకోసంగా శ్రీ దక్షిణా మూర్తి ఇవ్వలేని వరం ఉండదు. గురు బలం. ధన బలం, అన్న బలం కోసం "శ్రీ యంత్రం" ప్లేటును ఈ హోమం లో ఉంచి, శక్తి వంతం చేయ బడిన దానిని మీరు ధనం ఉంచుకునే చోట ఉంచండి. లేదా పూజలో ఉంచండి.దీని వలన, సమస్త అరిష్టాలు తొలగి పోయి, అద్భుత గురు శక్తి శ్రీ యంత్రం ద్వారా లభించును. మీ వ్యాపారం స్థలం లో సైతం, పవిత్రంగా ఉంచుకోవచ్చు. ఈ యంత్ర శక్తి సర్వ శుభములు ప్రసాదించును. సమస్త అలక్ష్మి ని తొలగించును.

ఈ రోజు సాయంకాలం 6-7 గం||ల మధ్య – 10 దీపాలు, 5 రంగుల వత్తులతో వెలిగించండి. (నలుపు రంగు వాడకండి) చిన్న పసుపు ముద్ద చేసి, ఒక గ్రీన్ ఆకు పైన ఉంచి, ఒక పుష్పం దానిపై నుంచి

<u>"ఓం గురుః సర్వ కారణ భూతా శక్తిః స్వాహా"</u>

16 సార్లు వ్రాసి, ఈ మంత్రం- 108 సార్లు జపించండి. ఇలా చేయటం వలన, అన్ని రకాల శాపాలు తొలగి పోతాయి.

## నవరాత్రి 4 వ దినము.

అక్టోబరు. 20 వ తేది మంగళ వారం . చవితి

ఈ దినం నక్షత్రాలు – అనురాధా – ఉ 9.36 వరకు

జ్యేష్టా - ఉ 9.37 తర్వాత

ఈ మంగళ వారం కుజ గ్రహమునకు సంబంధిచినది.

------------------------------------------------------------------

ఈ దినం హోమాలు :

1. 1001 శ్రీ గణపతికి ప్రియమైన మోదుక హోమము – శ్రీ సిద్ధి బుద్ధి గణపతికి గొప్ప హోమము – గరిక ,వెలగ పండ్ల గుజ్జు, బిల్వములు, బిల్వ ఫలాలు, తెల్ల జిల్లేడు పూలతో చాలా చాలా ప్రత్యేక నవరాత్రి హోమము
2. శ్రీ రుద్ర హోమము
3. 1008 శ్రీ లలితా సహస్ర నామములతో కమలాలతో శ్రీ లలితా భవానీ దేవికి హోమము

4. శ్రీ చండీ హోమము

5. ఈ దినం ప్రత్యేక హోమం "**శ్రీ సుబ్రమణ్య హోమము**" కుజ దోష నివారణకు, కుజ శాంతి కోసం హోమం

6. విశ్వ శాంతి కై – అనేక శాంతి ప్రార్ధనలు వేద మంత్రాలతో జరుగును. పిదప పూర్ణాహుతి.

Note: ఈ శ్రీ సుబ్రమణ్య హోమము, మీరు పడే కష్టాలే నైవేద్యంగా స్వీకరించి, అన్ని రకాల ఆర్ధిక బాధలు తొలగించును. ఈ రోజు సైతం 10 దీపాలు – 5 రంగుల వత్తులతో దీపాలు వెలిగిస్తే, మీకు ఎంతో ప్రొటక్షన్ లభిస్తుంది. ఈ దినం ఈ అద్భుత ముహూర్తంలో జరిగే హోమాలు, మీకున్న సకల కుజ దోషాల నుండి, విమోచనం కలిగించి, మీకు శుభాలు కలుగుతాయి.

ఈ దినం- సా- 6-7 గం|| దీపాలు వెలిగించి, శ్రీ చక్రానికి, పువ్వులు, ఫలాలు, సమర్పించి ఖడ్గ మాల పఠించి, ఈ క్రింది మంత్రం జపించండి.

**ఓం శరవణ భవాయ నమః**

16 సార్లు వ్రాసి, 108 సార్లు జపించండి. మీకున్న సర్వ కుజ దోషాలు, శ్రీ సుబ్రమణ్యం జపం నవరాత్రులలో శుభాలు ప్రసాదిస్తుంది.



## 5 వ రోజు అక్టోబరు 21 వ తేది. బుధ వారం –పంచమి

ఈ దినం నక్షత్రాలు: జ్యేష్ట – ఉ 8-19 వరకున్నది.

ఈ దినం మూలా నక్షత్రం – ముందే వచ్చినది.

మూలా నక్షత్రం 8.20 ని|| ప్రారంభమై ఈ దినం పూర్తిగా ఉన్నది.

శ్రీ ఉపాంగ లలితా వ్రతం దినం ఈ దినం.

---

1. 1008 మోదుకలతో శ్రీ కార్య సిద్ధి గణపతి హోమము
2. 1008 కమలాలతో శ్రీ లలితా సహస్ర నామ హోమము
3. శ్రీ రుద్ర హోమము
4. శ్రీ చండీ హోమము: మిక్కిలి వైభవంగా ఇవన్నీ జరుగును.
5. శ్రీ మహా సరస్వతీ దేవి, శ్వేత కమల హోమం, (విద్యా, వివేక,జ్ఞాన వాక్ సంపదల కోసం చేయబడు ప్రత్యేక హోమం- విశ్వ శాంతికి ప్రత్యేక హోమం – ప్రార్ధనలుండును.

## 6. ప్రత్యేక హోమం – 27 నక్షత్రములకు శాంతి హోమం

Foot Notes: నవరాత్రులలో ప్రతి రోజు, దేవికి మీకు శక్త్యాను సారం పూజించండి. ఫలాలు నైవేద్యం పెట్టండి.శ్రీ చక్రం దర్శిస్తే సాక్షాత్ శ్రీ మాతను దర్శించినట్లే, అమ్మ దర్శనం చేతనే, ఇంద్రియ శుద్ధి, శరీర శుద్ధి, మనో శుద్ధి కలుగుతుంది. అమ్మకు సాయంకాలం 6 to 7 గం|| మీకు కుబేర యోగం కలుగుతుంది. ఆ సమయంలో మీరు సంపుటిత శ్రీ సూక్తం పటిస్తే, 10 దీపాల మధ్య శ్రీ చక్రంముందు చేసిన ఈ పఠణం మీకు తట్టి శ్రీ కుబేర యుగాన్ని,శ్రీ లక్ష్మీ కుబేర యోగం చేస్తుంది.మీరు కుబేర పీఠం పై శ్రీ లక్ష్మీ దేవి నుంచి పూజిస్తే,ఏ సమస్య నుండి అయినా, ఏ పీడ నుండి అయినా మీకు విముక్తి లభిస్తుంది. విశేష ధన యోగం కలుగును.

శ్రీ లక్ష్మీ దేవి మూర్తిని శ్రీ కుబేర పీఠం పై నుంచి ఈ మంత్రం జపించండి.

**ఓం శ్రీం గజలక్ష్మీ ధనం మే కురు కురు స్వాహాః**

(108 సార్లు మంత్ర జపం) – 27 సార్లు వ్రాయాలి.

దీపాలు North face చేస్తున్నట్లు రోజు అలాగే ఉంచండి. శ్రీ చక్రానికి పండ్లు నివేదించి హారతివ్వండి. ఏదన్నా స్వీటు చేసే వీలుంటే చేసి సమర్పించినా ఇంకా ఎంతో శ్రేష్టం. బాదం పాలు సైతం సమర్పించండి.



## 6 వ రోజు. అక్టోబరు 22 . గురు వారము

తిధి – షష్టి – పగలు. 1-13 వరకు

నక్షత్రం- మూల ఉదయం 7.21 కి వెళ్ళిపోతుంది.

తిది-సప్తమి 1.14 కి వస్తుంది

నక్షత్రం- పూర్వాషాడ నక్షత్రం వస్తుంది. ఈ నక్షత్రం వారికి, ఈ దినం పూజలు హోమాలు, ఎన్నో శుభ పరంపరలను ఇస్తాయి.

---------------------------------------------------------------

ఈ దినం శ్రీ సరస్వతీ సప్తమీ పూజా దినము.

1. 1008 మోదుకలతో శ్రీ విద్యా గణపతి హోమము
2. 1008 ఎర్రని కమలాలతో శ్రీ లలితా సహస్ర నామ హోమము
3. శ్రీ రుద్ర హోమము
4. శ్రీ చండీ హోమము

5. శ్రీ సరస్వతీ సూక్తం హోమాలు: తెల్ల కమలాలతో మూల మంత్ర హోమాలు. ఈ దినం విశ్వ శాంతికి ప్రత్యేక ప్రార్ధనలుండును.

## 6. ఈ దినం ప్రత్యేక హోమం:

## శ్రీ వాగ్వాదినీ మహా సరస్వతీ దేవి హోమము

Foot Notes: విద్యా భాగ్యం సరిగా లేక బాధపడు విద్యార్ధుల కోసం ఈ ప్రత్యేక హోమము. ఈ ప్రత్యేక కాలంలో జరిగే పూజ హోమం, ఎన్నో శుభాలను ప్రసాదిస్తుంది. ఈ సం|| శ్రీ సరస్వతీ దేవిని సేవిస్తే, మరలా వచ్చే సం|| నాటికి, విద్యలో విద్యార్ధులు ఎంతో అభివృద్ధి లోకి వస్తారు. పిల్లల చేత ప్రతి రోజు శ్రీ సరస్వతి దేవి అష్టోత్తరం, శ్రీ సరస్వతి మంత్రం చేయించాలి. అలా చేస్తే, వారి సమస్యలన్నింటికీ విముక్తి లభిస్తుంది. ఎప్పుడు ఎవరికీ, మనస్సులో శ్రీ సరస్వతి మంత్రం చేయాలనే, బుద్ధి కలిగితే, అపుడే వారికి మంచి రోజులు వచ్చాయని అర్ధము. ఆశ్వయుజ మాసం, ఇవి నవరాత్రి పరమ పవిత్ర దినాలు. ఐశ్వర్య యోగం కొరకు ఈ సాయంకాలం 6 to 7 clock – 5 రంగుల వత్తులతో 10 దీపాలు వెలిగించండి. ఇవి మామూలు దీపాలు కాదు శ్రీ మహాలక్ష్మి దీపాలు. డిసెంబరు లో time చాలా బాగాలేదు. ఆ సమయంలో రాబోవు ఆపదలన్నీ ఆపేస్తాయి ఈ పూజలు, ఈ హోమాలు మీరు వెలిగించే ఈ దీపాలు శ్రీదుర్గా సూక్త, శ్రీ మేధా సూక్తం, శ్రీ సూక్తం ఇవి వస్తే రోజు

పఠించండి. ప్రతి రోజూ శ్రీ లక్ష్మీ అష్టోత్తరం, శ్రీ సరస్వతీ అష్టోత్తరము శ్రీ దుర్గా అష్టోత్తరము, శ్రీ దేవీ అష్టోత్తరములు చదవండి.రాకపోతే, CD లు help తో చదవండి.ఇలా చదివితే, శివాజ్ఞ తో మీకు సకల కార్యాలు సిద్ధి అవుతాయి.

ఈ రోజు మంత్రం

**ఓం ఐం వాగ్వాదిన్యై స్వాహా**

(108 సార్లు జపం, 54 సార్లు వ్రాయండి)



**7 వ రోజు. అక్టోబరు 23 వ తేది. పవిత్ర శుక్రవారం**

తిధి – సప్తమి, పగలు – 12.02 వరకు,

తర్వాత తిధి అష్టమి – 12.03 నుండి ఈ రోజంతా ఉన్నది.

నక్షత్రం – పూర్వాషాడ – ఉ. 6.44 వరకు,

తర్వాత ఉత్తరాషాడ నక్షత్రం వస్తున్నది.

---

శ్రీ దుర్గాష్టమి: మహా శక్తి వంతమైన దినము.

1. శ్రీ లలితా దేవి 1008 కమలాలతో శ్రీ లలితా హోమము
2. శ్రీ రుద్ర హోమము
3. శ్రీ చండీ హోమ ప్రత్యేక దినము – శ్రీ దుర్గాష్టమి
4. శ్రీ విశ్వ శాంతి కై ప్రత్యేక హోమాలు
5. **ఈ దినం ప్రత్యేక హోమం – శ్రీ గణపతి లక్ష మోదుక హోమము**

Foot Note: నిజానికి లక్ష మోదుకల హోమము పరమాద్భుతమైనది. లక్ష మోదుకలు, ఆవు నేయిలో పై చేయాలి. దాదాపు ఇదంతా పూర్తి అయ్యేందుకు, 25 రోజులు పట్టును. ప్రపంచంలో, నేడు జరుగుచున్న ఎన్నో ఉత్పాతాల నివారణకు, విశ్వ శాంతికై జరుగుచున్న మహాద్భుత హోమమిది. భూమి మీద మానవుల కున్న అన్ని రకాల అశాంతులు కరిగి పోవాలనియు విశ్వంలో శాంతి వర్ధిల్లాలని చేయు అద్భుత హోమము ఇది.

Note: ఈ రోజు పరమ శక్తి వంతమైన రోజు. ఉపవాసం తో జగదంబను సేవించండి. కలియుగంలో పని చేసే మంత్రాలలో ప్రధానమైన గణేశ మంత్రం తో జరిగిన హోమం లోకంలో ఉత్తములకు మంచి దారి చూపిస్తుంది. ఎంతో నిజాయితీ గల ఎందరో తీవ్ర కష్టాలు పడుతున్నారు. వాటన్నింటినీ అణచివేసేది ఈ గణేశ హోమము.

ఈ రోజు శుక్రవారం- శ్రీ మహా లక్ష్మి వారం – మీరందరూ 10 దీపాలు, తప్పక వెలిగించండి. 5 రంగుల వత్తులే వాడండి. నేయి దీపాలు, దారిద్ర్యం ధ్వంసం చేస్తాయి. గొప్ప అదృష్ట యోగం ప్రసాదిస్తాయి.

ఏవో మోదుకలు కాల్చి, అగ్నిలో మండించారు . ఇందులో ఏముందిలే అని చులకన భావం మీ మదిలో రానివ్వకండి. ఈ హోమం ఎన్నో విధాలైన గండాల నుండి రక్షిస్తుంది. రక్షించి తీరుతుంది. వాహన గండం, జల గండం, అగ్ని గండం, వాయు గండం, ప్రాణ గండం, ఇలాగ ఎన్నో ప్రాణ ప్రమాదాల నుండి అద్భుత రక్షణ, ప్రాణ రక్షణ దీక్ష, శ్రీ గణేశుడు తీసుకొని కాపాడును. ఈ పుణ్య దినాల్లో మీరు చేసే జపం, దానం, పూజ, ధ్యానం, ఇవన్నీ మీకు విశేష శక్తిని ప్రసాదిస్తాయి. కనీసం దీపాలు అయినా వెలిగించండి, దీని వలన 10 వ రోజుకి 11 దీపాలు వెలిగిస్తారు. దీనితో 111 దీపాలు వెలిగించిన వారు అవుతారు.ఏకాదశ రుద్ర మహా యోగం కలుగుతుంది. శివానుగ్రహంతో పీడలన్నీ తొలగిపోతాయి.

**మంత్రం: ఓం క్లీం భవ శివాయ నమః**

(108 సార్లు జపం – 54 సార్లు వ్రాయాలి)

## 8 వ రోజు అక్టోబరు 24 వ తేది . శనివారం

తిథి- అష్టమి – ఉదయం 11.17 వరకు, తదుపరి

తిథి – నవమి – ఉదయం 11.18 నుండి ప్రారంభమగును.

నక్షత్రం – ఉత్తరాషాడ – ఉ.6.33 వరకు, పిదప

నక్షత్రం – శ్రవణం. ఈ దినమంతా పూర్తిగా ఉన్నది.

---

శనివారం. శ్రవణా నక్షత్రం వచ్చిన శ్రీ మహా విష్ణు యోగము కాలము. అత్యంత శ్రేష్టమైనది.

ఈ దినము మహర్నవమి పర్వ దినము. ఇది

1. నవరాత్రి సమయము
2. మహర్నవమి పరమ పుణ్య దినము
3. వైష్ణవి, విష్ణు రూపిణి శ్రీ మాతకు శ్రేష్టమైన శ్రవణా నక్షత్ర యోగము. ఇన్ని యోగాలు కలిసి వచ్చిన ఈ దినము మరలా ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలుసు?

ఈ దినము-

1. సహస్ర మోదుక గణేశ హోమము
2. శ్రీ రుద్ర హోమము
3. శ్రీ లలితా సహస్ర నామ 1008 కమలాల హోమము
4. శ్రీ చండీ హోమము

5. మహార్నవమి – శ్రీ విశ్వ శాంతి ప్రత్యేక ప్రార్ధనలు, హోమాలు, శాంతి పూజలు, ప్రపంచ శాంతికి వేద మంత్రాల ఘోషలు.

**<u>ఈ రోజు ప్రత్యేక హోమము "శ్రీ గృహ వాస్తు శాంతి హోమము</u>**

Foot Note: ఈ రోజు సాయం కాలం "6 to 7 గంటల లోపల భక్తులు 10 దీపాలు వెలిగించి, శ్రీ చక్రం ముందు, దేవీ ఖడ్గ మాల పారాయణము చెయ్యండి. పండ్లు, పువ్వులు, శ్రీ చక్రానికి సమర్పించండి. ఇలా చేయటం వలన ఇంట్లో కలతలు, గొడవలు పూర్తిగా తగ్గిపోతాయి. ఈ దినం వెలిగించే దీపాలు ఏ పారాయణం అయినా, ఏం పూజ, ఏ యజ్ఞం, ఎంత ఫలితం ఇస్తుందో మాటల్లో చెప్పలేము. శాంతిగ జీవించుటకు, కోపం, అసహనం తగ్గుటకు, ఈ క్రింది మంత్రం జపించండి.

**ఓం మహా మంత్రాత్మికే దుర్గే శరణం నమః**

(108 సార్లు జపం, 27 సార్లు వ్రాయాలి)

ఈ దినమంతా శ్రవణా నక్షత్ర మున్నందున,శ్రీ వైష్ణవీ విష్ణు యోగం సంభవించి, అష్ట దారిద్ర్యం నశిస్తుంది.

**<u>9 వ రోజు అక్టోబరు 25 వ తేది. ఆదివారం</u>**

తిధి – నవమి ఉ. 8.02 వరకున్నది. తదుపరి

తిధి – దశమి. మహా దశమి. 8.03 నుండి

నక్షత్రం – ఉ. 6.51 వరకు శ్రవణం. తదుపరి

నక్షత్రం – ఉ. 6.52 నుండి ధనిష్ఠ నక్షత్రం

## మహర్నవమి+ విజయదశమి పర్వ దినము

ఎటువంటి కష్టమైనా, ఎంత హీనమైన తల వ్రాత బ్రహ్మ వ్రాసినా దానిని తొలగించేది ఈనాటి దేవీ పూజలు, యజ్ఞాలు. శ్రీ కరుణామయి అమ్మ – జన్మ దినము. విజయ దశమి "విజయ ముహూర్త కాలం".

1. శ్రీ సహస్ర మోదుక గణేశ హోమము
2. శ్రీ రుద్ర హోమము
3. శ్రీ లలితా సహస్ర నామ 1001 కమలాలలో హోమము
4. శ్రీ చండీ హోమము
5. విశ్వ శాంతికి, శాంతి హోమాలు, శాంతి వేదిక మంత్ర పఠనాలు, విశ్వ శాంతి వేద మంత్ర ప్రార్ధనలు జరుగును.
6. శ్రీ మహా పూర్ణాహుతి – విజయ దశమీ శాంతి పూజలు

Note: ఈ నవరాత్రి వ్రతం – ప్రపంచ శాంతి కి అంకితం చేయ బడుతున్నది.

శ్రీ మణి ద్వీప మహా సంస్థానం, నిరంతరం విశ్వ శాంతి కోసం ఎంతో కృషి చేయు చున్నది.

ఈ దినం శమీ వృక్ష పూజ అద్భుత శక్తి ప్రసాదిస్తుంది.

## శ్రీ కరుణామయి అమ్మ జన్మ దినము – విజయ దశమి

Notes: మన కోట్ల జన్మల పుణ్య ఫలం వలన ఈ దినం మనం అమ్మను దర్శించి ధన్యులమయ్యాము. ఈ దినం అమ్మ ఆశీస్సులు పొందుతారు.

ఈ రోజు, దేవీ పూజ, మరియు విజయ దశమి పుణ్య కాలం వలన కలిగే శుభం వలన, ఎన్నో దోషాలు నశిస్తాయి. శ్రీ దేవీ మహా పూర్ణాహుతి దర్శించటం వలన, శుక్ర గ్రహ దోషాలు, శని గ్రహ దోషాలు నశిస్తాయి. సకల మంగళ దోషాలు, ఈ పూర్ణాహుతి వల్ల తగ్గుతుంది. మంగళ దోషం ఏ ఇంట్లో ఉంటుందో ఆ ఇంట్లో శాంతి ఉండదు. ఈ పూర్ణాహుతి వలన మనుజుల మధ్య స్పర్ధలు, గొడవలు, తగ్గి, అశాంతి నశిస్తుంది.

ఈ దినం సాయంకాలం సరిగ్గా 6 గం|| ఎల్లో దుస్తులు ధరించి, దీపాలు North face చేస్తూన్నట్లు, వెలిగించండి. మీ ఇంట్లో మనః శాంతి నిండుతుంది.

మంత్రం: **ఓం సర్వ దుఃఖ నాశినీ దుర్గే నమః**

(108 సార్లు జపించి, 64 సార్లు వ్రాయండి)

ఇలా చేయటం వలన, మీకే తెలియ కుండా, ఏవైనా శాపాలు వెంటాడుతున్నా, అశాంతి కలిగిస్తున్నా, ఈ జపం ఆ దోషం తొలగిస్తుంది.

1. మీ ఇంట్లో వాస్తు బలం లేకపోయినా, ఇంటికి, వాస్తు శక్తి కోసం, ఇలా చేయండి.
2. యింటి లోపల ఈశాన్య భాగంలో, గోడకి క్రింద, North East భాగంలో వాస్తు యంత్రం అతికించాలి.

3. ఇంటికి బయట ఈశాన్యము లో, కొద్ది భూమిలో మట్టి తీసి, అందులో కొంచెం, పాలు పోసి, అందులో పంచ లోహాలు, నవ రత్నాలు వేసి, మట్టి తో కప్పి వేయాలి.
4. ఇలా చేయటం వలన ఛార్జ్ అయిన ఈ యంత్ర బలం పని చేస్తుంది. మీకు మీ పిల్లలకి ఇది రక్ష.

స్పెషల్ నోట్: వాస్తు యంత్రం వస్తే ఏం చేయాలి అనే అనేక ప్రశ్నలకు ఇది ప్రత్యేకమైన నోట్.

## 10 వ రోజు కార్యక్రమము – అక్టోబరు-26 వ తేది

తిథి – దశమి ఉ 11 గంటల – 16 ని|| తర్వాత

తిథి – ఏకాదశి ఉ. 11-17 ని|| నుండి

నక్షత్రం – ధనిష్ఠ – ఉ. 7.37 వరకు. తదుపరి

నక్షత్రం – శతభిష ఉ. 7.38 నుండి.

---

10 వ దినము. చివరి దినము కార్యక్రమము. నవరాత్రి మహోత్సవముల సమాప్తి దినము

1. వేద మంత్ర పఠనము
2. కలశముల ఉద్వాసనము. 8.00 ఉ.
3. అన్ని గర్భాలయములలో, అభిషేకములు జరుగును.

4. ఈ అభిషేకములు జరిగిన, నవరాత్రి, 9 దినములు అన్నీ పూజలు, హోమాలలో, పూర్తిగా కలిశముల జలములు శక్తివంతమైనవి, చివరగా, అన్ని గర్భాలయములలోను, శ్రీ పంచ ముఖ అరుణాచల శివ లింగము నకు, శ్రీ దక్షిణా మూర్తి గురు పీఠమునకు, అభిషేకములు జరుగును. మొదటి రోజు, శ్రీ గురు పీఠమునకు, పూజతో ప్రారంభమైన ఈ కార్యక్రమము, అలాగే శ్రీ గణేశ, శ్రీ గురు పూజలు, శ్రీ గురు వందనం, ప్రత్యేక కృతజ్ఞతా భక్తితో మేళవించి పూర్తియగును. అనంత శక్తుల భాండాగారం శ్రీ చక్రము. శ్రీ చక్రమునకు, అభిషేకము పూర్తి అయిన పిదప, ఈ పవిత్ర నదీ జలముల, సుగంధ ద్రవ్యములు కలిసిన తీర్ధములు,

1. వేద పండితులు – ప్రపంచ శాంతి కోసం వేద మంత్రాలతో, శాంతి పఠనములు చేయుదురు. 11.00
2. వేద పండితులకు శేష వస్త్రాల సన్మానము
3. మద్యాహ్నం 12.00 గర్భాలయములలో, పూజ పూర్తి అయి, నైవేద్య సమర్పణ పిదప, మహా మంగళ హారతి.
4. భక్తులందరికీ ప్రసాదము వినియోగము జరుగును.
5. 1.00 మహా ప్రసాదము అందరికీ
6. శ్రీ మణి ద్వీప శక్తి పీఠం లో – నవరాత్రి మహోత్సవములు, గొప్పగా సుసంపన్నమైనవి.

శ్రీ మణి ద్వీపం – నిరంతరం, విశ్వ శాంతి కోసం కృషి చేయుచున్నది. ఇంకా, భవిష్యత్తులో, విశ్వ శాంతికై ఎన్నో కార్యక్రమాలు చేయాలని శ్రీ లలితా భగవతి దేవిని ప్రార్ధిస్తూ,

నిరంతరమూ మీ అందరి సేవలో,

శ్రీ మణి ద్వీపం,

సౌత్ ఇండియా,

భారత దేశము.